


# 40 is a Number of limit

**మూలవాక్యము:**

**ఆది 7: 4 -** ఎందుకనగా ఇంకను ఏడు దినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును భూమిమీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాసులను భూమిమీద ఉండకుండ తుడిచివేయుదునని నోవహుతో చెప్పెను.

1. **దేవుని ఉగ్రత తగ్గిందో లేదో తెలుసుకోవడానికి 40 దినములు ఎదురుచూపు:**

   **ఆది 7:17 - జలప్రవాహము నలుబది దినములు భూమిమీద నుండగా**, జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమిమీదనుండి పైకి లేచెను.

2. **దేవుని నిబంధన పలకలు పొందుకోవడానికి 40 దినములు ఉపవాసము:**

   **నిర్గమ 24:18 & నిర్గమ 34: 28** - అప్పుడు మోషే ఆ మేఘములో ప్రవేశించి కొండమీదికి ఎక్కెను.

   **మోషే ఆ కొండమీద రేయింబవళ్ళు**

   **నలుబది దినములుండెను.**

   **ద్వితి 9:9** - ఆ రాతిపలకలు, అనగా యెహోవా మీతో చేసిన నిబంధనసంబంధ మైన పలకలను తీసికొను టకు నేను కొండెక్కినప్పుడు, అన్నపానములు మాని ఆ కొండమీద నలువది పగళ్లు నలువది రాత్రులుంటిని.

3. **వాగ్దాన దేశములో పరిస్థితులు తెలిసికొనుటకు 40 దినముల సంచారము:**

   **సంఖ్యా 13:25** - **వారు నలుబది దినములు ఆ దేశమును సంచరించి చూచి తిరిగి వచ్చిరి:**

4. **దోషిని శిక్షించుటకు 40 దెబ్బలు:**

   **ద్వితీ 25:3 - నలువది దెబ్బలు కొట్టింపవచ్చును అంతకు మించకూడదు.** వీటి కంటే విస్తారమైన దెబ్బలు కొట్టించినయెడల నీ సహోద రుడు నీ దృష్టికి నీచుడుగా కనబడునేమో.

5. **దేవుని పర్వతము చేరుకోవడానికి 40 దినములకు సరిపడ భోజనము:**

   **1 రాజులు 19:8** - అతడు లేచి భోజనముచేసి, **ఆ భోజనపు బలముచేత నలువది రాత్రింబగళ్లు ప్రయాణముచేసి,** దేవుని పర్వతమని పేరుపెట్టబడిన హోరేబునకు వచ్చి




6. **నాశనమునుంచి తప్పించుకోవడానికి 40 దినములు ఉపవాసము:**

**యోనా 3:4** - యోనా ఆ పట్టణములో ఒక దిన ప్రయాణమంతదూరము సంచరించుచు **ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రకటనచేయగా**

7. **ప్రజల చెడు నడతను బట్టి ప్రవక్త దేవుని సన్నిధిలో 40 దినములు సాగిలపడాలి:**

**ద్వితీ 9:18,25 -** మీరు యెహోవా దృష్టికి ఆ చెడునడత నడిచి చేసిన మీ సమస్త పాపముల వలన ఆయనకు కోపము పుట్టింపగా చూచి, మునుపటివలె అన్నపానములు మాని నలువది పగళ్లు నలువది రాత్రులు నేను యెహోవా సన్నిధిని సాగిలపడితిని.

కాగా నేను మునుపు సాగిలపడినట్లు యెహోవా సన్నిధిని నలు వది పగళ్లు నలువది రాత్రులు సాగిలపడితిని.

**ద్వితీ 10:10 -** నేను మునుపటివలె నలువది పగళ్లును నలువది రాత్రులును కొండమీద ఉండగా యెహోవా ఆ కాలమున నా మనవి ఆలకించి నిన్ను నశింప జేయుట మానివేసెను.

8. **వాగ్దానభుమిలో ప్రవేశించుటకు 40 సం ,, లు దేవుని వాక్యము అనే మన్నా తినాలి:**

**నిర్గమ 16: 35 -** ఇశ్రాయేలీయులు నివసింపవలసిన దేశము నకు తాము వచ్చు **నలుబది యేండ్లు మన్నానే తిను చుండిరి**; వారు కనానుదేశపు పొలిమేరలు చేరువరకు మన్నాను తినిరి.

9. **ఇరుకు మార్గములో ప్రయాణించడానికి దేవునిలో నలగగొట్టబడడానికి 40 సం ,, లు.**

**ద్వితి 8: 2-4, 7 -** మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయ ములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్త మును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాప కము చేసికొనుము.

ఆహారమువలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి నీవేగాని నీ పితరులేగాని యెన్నడెరుగని మన్నాతో నిన్ను పోషించెను.

ఈ నలువది సంవత్సరములు నీవు వేసికొనిన బట్టలు పాతగిలలేదు నీ కాలు వాయలేదు.

నీ దేవుడైన యెహోవా నిన్ను మంచి దేశములో ప్రవేశపెట్టును. అది నీటి వాగులును లోయలలో నుండియు కొండలలో నుండియు పారు ఊటలును అగాధ జలములును గల దేశము.

**అప్పుడు మంచి దేశములో ప్రవేశిస్తాము**




10. యేసు క్రీస్తు

**మార్కు 1:13 - ఆయన సాతానుచేత శోధింపబడుచు అరణ్యములో నలువదిదినములు అడవిమృగములతోకూడ నుండెను;** మరియు దేవదూతలు ఆయనకు పరిచర్య చేయుచుండిరి.

**అ. కా. 1:3 - ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు**, దేవుని రాజ్యవిషయములనుగూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను(లేక, రుజువులను) చూపి వారికి తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను.